# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక : 108 పేజీలు :08 ఎడిటర్ వి శ్రీనివాసరావు ఆదివారం జులై 06 2025


## కన్నడ భాషపై మాట్లాడొద్దు..

**- కమల్ హాసన్‌ను ఆదేశించిన కోర్టు**

ప్రముఖ సినీ నటుడు, లోకనాయకుడు కమల్ హాసన్‌కు బెంగళూరు సివిల్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కన్నడ భాష లేదా సంస్కృతి గౌరవానికి భంగం కలిగించేలా ఇకపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆయన్ను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గత నెలలో తన 'థగ్ లైఫ్' సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కమల్ హాసన్ మాట్లాడుతూ "కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో తీవ్ర దుమారాన్ని రేపాయి. పలు కన్నడ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో వివాదం మరింత ముదిరి, కర్ణాటకలో 'థగ్ లైఫ్' సినిమా విడుదల కూడా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మహేశ్ వూరాలా.. కమల్ వ్యాఖ్యలపై బెంగళూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అడిషనల్ సిటీ సివిల్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్.ఆర్. మధు.. కన్నడ భాష,



సాహిత్యం, భూమి, సంస్కృతికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రకటనలు చేయకుండా కమల్‌పై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతేగాక ఆగస్టు 30న జరగనున్న తదుపరి విచారణకు కమల్‌ను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ సమన్లు కూడా జారీ చేశారు.

## మనుషుల్ని చంపడమే ఆయన పని:

**పుతిన్‌పై ట్రంప్ ఆగ్రహం**

-ట్రంప్, పుతిన్ మధ్య విఫలమైన శాంతి చర్చలు

-పుతిన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన డొనాల్డ్ ట్రంప్

-యుద్ధ విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన రష్యా

-చర్చలు ముగిశాక ఉక్రెయిన్‌పై పెరిగిన దాడులు



2

## కొందరి చేతుల్లోనే సంపద ఉండకూడదు

-దేశంలో సంపద వికేంద్రీకరణ జరగాలన్న గడ్కరీ-ఇది అత్యవసరమని స్పష్టం చేసిన కేంద్ర మంత్రి

-నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు -వ్యవసాయం, తయారీ రంగాలపైనా ప్రస్తావన

-మౌలిక సదుపాయాల్లో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంపై చర్చ

దేశంలో సంపద వికేంద్రీకరణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా చూడాలని, అది అందరికీ చేరేలా చర్యలు తీసుకోవడం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న గడ్కరీ దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశాభివృద్ధిలో వ్యవసాయ రంగం, తయారీ పరిశ్రమల ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. అదేవిధంగా, పన్నుల విధానం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) వంటి విషయాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ అంశాలపై చర్చిస్తూనే,



ఆర్థిక అసమానతలను తగ్గించడానికి సంపద వికేంద్రీకరణే సరైన మార్గమని ఆయన సూచించారు. దేశంలో పేదలు పెరుగుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంపద కొద్దిమంది చేతుల్లో పోగుపడుతోందని వ్యాఖ్యానించారు

## చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ గాడిన పడుతున్నాయి: - కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

-నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రారంభం



2

### అమరావతికి మరో 20 వేల ఎకరాలు...

## సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

-సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం

-రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం

-హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్

-నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే

-నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి

2

గోపీచంద్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో



కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది.

## ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..

**గోయల్ గుండెలు బాదుకుంటారు: రాహుల్ గాంధీ**

-జులై 9 గడువులోగా భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై తీవ్ర చర్చలు

-గడువుల కోసం ఒప్పందాల్లో తొందరపడబోమని స్పష్టం చేసిన కేంద్రం

2



## తెలంగాణ బీజేపీ పగ్గాలు చేపట్టిన ఎన్. రామచందర్‌రావు

బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సీనియర్ నేత ఎన్. రామచందర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు, ఆయన్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు రామచందర్‌రావు తన నివాసం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సరస్వతీ దేవి ఆలయంలో, చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు.




### మహిళలు, పిల్లల భద్రతకే

## మా ప్రభుత్వం పెద్దపీట

చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.



శుభోదయం WWW.SUBHODAYAMDAILY.COM ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
ఆదివారం జులై 06 2025

# వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ సోదరుడు నేహాల్ మోదీ యూఎస్ లో అరెస్ట్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.13,578 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో భారత దర్యాప్తు సంస్థలకు భారీ విజయం లభించింది. ఈ కేసు సూత్రధారి, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు నీరవ్ మోదీ సోదరుడు నెహాల్ మోదీని అమెరికా అధికారులు అరెస్ట్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) చేసిన అప్పగింత అభ్యర్థన మేరకు ఈ అరెస్ట్ జరిగింది. జూలై 4న నెహాల్ మోదీని అదుపులోకి తీసుకున్నట్టు అమెరికా న్యాయశాఖ భారత అధికారులకు అధికారికంగా తెలియజేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద, అలాగే నేరపూరిత కుట్ర ఆరోపణల కింద నెహాల్‌ను భారత్‌కు అప్పగించే ప్రక్రియను ప్రారంభించినట్టు యూఎస్ ప్రాసిక్యూషన్ వెల్లడించింది. ఈ కేసులో తదుపరి విచారణ జూలై 17న జరగనుంది. ఆ సమయంలో నెహాల్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, దానిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని యూఎస్ ప్రాసిక్యూషన్ స్పష్టం చేసింది.పీఎన్‌బీ కుంభకోణంలో నెహాల్ మోదీ పాత్ర చాలా కీలకమని భారత దర్యాప్తు సంస్థలు మొదటి నుంచి ఆరోపిస్తున్నాయి. నీరవ్ మోదీ అక్రమంగా సంపాదించిన వేల కోట్ల రూపాయలను డొల్ల కంపెనీల ద్వారా విదేశాలకు తరలించడంలో నెహాల్ సహాయం చేసినట్టు ఈడీ దర్యాప్తులో తేలింది. సుమారు 50 మిలియన్ డాలర్లను రెండు కంపెనీల ద్వారా అందుకుని, వాటిని మనీ లాండరింగ్‌కు ఉపయోగించినట్టు ఆధారాలున్నాయి. కుంభకోణం బయటపడిన తర్వాత దుబాయ్‌లో కీలకమైన డిజిటల్ సాక్ష్యాలైన మొబైల్ ఫోన్లు, సర్వర్‌ను నెహాల్ ధ్వంసం చేశాడని కూడా ఆరోపణలు ఉన్నాయి.బెల్జియం పౌరసత్వం కలిగిన నెహాల్ మోదీ, అతని సోదరుడు నీషల్‌పై భారత ఏజెన్సీల విజ్ఞప్తి మేరకు ఇంటర్‌పోల్ ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసులో ప్రధాన నిందితుడైన నీరవ్ మోదీ యూకే జైల్లో ఉండగా, మరో నిందితుడు మెహుల్ చోక్సీ ఆంటిగ్వాలో అప్పగింత ప్రక్రియను ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు నెహాల్ అరెస్ట్‌తో ఈ కేసు విచారణ మరింత వేగవంతం కానుంది.

# మనుషుల్ని చంపడమే ఆయన పని:

ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రయత్నాలు మరోమారు విఫలమయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిపిన చర్చల్లో ఎటువంటి పురోగతి లేకపోవడంతో ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పుతిన్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇరువురు నేతలు దాదాపు గంటసేపు ఫోన్‌లో సంభాషించారు. ఈ చర్చల అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ, "పుతిన్ మారరు. ఆయనకు మనుషులను చంపుతూనే ఉండాలని ఉంది. ఇది ఏమాత్రం మంచిది కాదు" అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. "ఈ రోజు మా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. ఉక్రెయిన్ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను" అని తన నిరాశను వ్యక్తం చేశారు.తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ చేసిన సూచనను పుతిన్ తిరస్కరించినట్లు ఆయన సహాయకుడు యూరీ ఉషోవ్ ధృవీకరించారు. యుద్ధంలో తమ లక్ష్యాలను సాధించేందుకే కట్టుబడి ఉన్నామని రష్యా స్పష్టం చేసింది. అయితే, దౌత్యపరమైన పరిష్కారానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ ఫోన్ కాల్ ముగిసిన కొద్దిసేపటికే రష్యా సేనలు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు మరో 13 నగరాలపై భీకర దాడులకు దిగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన కోసం ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు జరగడం ఇది ఆరోసారి.



# వినాయక ప్రతిమ బహుకరణ

గుడ్లూరు, అ

గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణం లో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణ పూజా కార్యక్రమంలో పంచామృత అభిషేక పూజలో పూజలందుకోవడానికి వినాయకుడి ప్రతిమను బహుకరించారు.కందుకూరు వాస్తవ్యులు శికాకొల్లు వెంకట సుబ్బారావు, గౌరమ్మ ,సూర్య పవన్ కుమార్ లు, 2,713/ రూపాయలు వెండి వినాయక ప్రతిమను ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావుకు అందజేయడం జరిగింది. గొల్ల పద్మావతి , సికాకొల్లు వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.వారికి ఆ సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్న సహిత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్టు తరఫున కృతజ్ఞతలు. తెలిపారు.

# చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ గాడిన పడుతున్నాయి: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజలతో నేరుగా మమేకమయ్యే లక్ష్యంతో టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన తన నియోజకవర్గ పరిధిలోని స్టోన్ హౌస్ పేటలో పర్యటించారు. సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను ఓపికగా వింటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ పాలనా విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. అయితే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వస్తోందని, వ్యవస్థలన్నీ క్రమంగా గాడిలో పడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కోటంరెడ్డి నిన్న కూడా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. నిన్న నెల్లూరు రూరల్ 34వ డివిజన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు కార్యక్రమం

### హాజరు కానున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రతినిధులు



కావలి,

జూన్ 14 వ తేదీ నుండి నిర్వహిస్తున్న ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు సభ ఆదివారం నిర్వహిస్తున్నట్లు కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వాయినందన ప్రెస్ రోడ్డులోని శ్రీనివాసం కల్యాణ వేదిక లో జరిగే ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి రామచంద్రరాజు, జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి, ఐయంఏ, రోటరీ క్లబ్ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ యం సన్నీ వంశీకృష్ణ అధ్యక్షత వహిస్తారని రవిప్రకాష్ తెలిపారు. గత వారం రోజులుగా నిర్వహించిన సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి ప్రధానం, ఉత్తమ రక్తదాతలు, రక్తదాన ప్రేరేపకులకు సత్కారంలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. పట్టణ ప్రజలు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు పాల్గొనాలని రవిప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

## అమరావతికి మరో 20 వేల ఎకరాలు...

# సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్‌ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు.అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు.కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు.. గోయల్ గుండెలు బాదుకుంటారు:

అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవాలంటూ సవాల్ విసిరారు.మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఈ విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. గడువులను చూసి కీలక ఒప్పందాలపై తొందరపడబోమని, ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరితేనే ముందుకెళ్తామని ఆయన తెలిపారు.ఈ ఒప్పందంలో భాగంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తులపై సుంకాల మినహాయింపును భారత్ కోరుతోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక వస్తువులు, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది.అయితే, పాడి, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనల నేపథ్యంలో ఆ డిమాండ్లకు భారత్ అంగీకరించడం లేదు. ఇప్పటికే చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగిరావడంతో జులై 9లోగా ఓ మధ్యంతర ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.

# సొంతశాఖ నుంచి ఆసుపత్రికి నిధులు కేటాయించలేని అసమర్థుల్ని భరించలేకే...ప్రజలు తిరస్కరించారు : ప్రత్తిపాటి.

- గతంలో వైద్యారోగ్యమంత్రిగా పనిచేసిన మాజీ అవినీతిమంత్రి ఆసుపత్రికి రూపాయి కేటాయించలేదు : ప్రత్తిపాటి
- చిలకలూరిపేట 100 పడకల ఆసుపత్రి అభివృద్ధికి 2014-19లో టీడీపీ ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించింది.: ప్రత్తిపాటి
- మరలా ఇప్పుడు కూటమిప్రభుత్వ సహకారంతో రూ.10కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం : ప్రత్తిపాటి.
- రూ.10 కోట్లతో ఆసుప్రతిలో మౌలిక వసతుల కల్పనతో పాటు, పరికరాల కొనుగోలు : ఎంపీ లావు









✓ చిలకలూరిపేట

గత ప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి వైద్యారోగ్యశాఖమంత్రిగా పనిచేసిన మాజీ అవినీతి మంత్రి స్థానిక 100 పడకల ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, 2014-19లో టీడీపీ ప్రభుత్వం కేటాయించిన రూ.15కోట్లు తప్ప, గతపాలకులు రూపాయి కేటాయించలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి..ఎంపీ లావు కృష్ణదేవరాయలతో కలిసి శనివారం స్థానిక 100 పడకలఆసుపత్రిలో రూ.10కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి, సమస్యలపై ఆరాతీశారు. రోగులను అడిగి వైద్యసేవలు అందుతున్న తీరును తెలుసుకున్న ఎమ్మెల్యే..ఎంపీలు అనంతరం విలేకరులతో మాట్లాడారు

2014-19లో టీడీపీ కేటాయించిన 15కోట్లు తప్ప, గత పాలకులు రూపాయి ఇవ్వలేదు

చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు పక్కన ఉండే పర్చూరు అద్దంకి నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే ప్రధాన ఆసుపత్రిని గతపాలకులు పూర్తిగా నిర్లక్ష్యంచేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధికి రూ.15కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి, మాజీ అవినీతి మంత్రి, సొంతశాఖ నుంచి ఆసుపత్రి అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. అంతటి అసమర్థులు కనుకనే ప్రజలు వారిని తిరస్కరించి, పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రత్తిపాటి చెప్పారు. వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్, ఆశాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు చొరవతో ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరుచేసిందని, ఆ నిధులతో నేడు ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ముఖ్యమైన పరికరాల కొనుగోలు, షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పనుల్ని త్వరితగతిన పూర్తిచేసి, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మూడు నియోజకవర్గాలకు కీలకమైన ఆసుపత్రిని 100 పడకల నుంచి 300 పడకలకు పెంచి, మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసే దిశగా ప్రభుత్వంతో చర్చిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

రూ. 10 కోట్లతో రోగులకు అవసరమైన పరికరాలు.. మౌలిక వసతులు కల్పించనున్నాం : ఎంపీ లావు

ఆసుపత్రిలోని పలు ప్రధాన విభాగాలకు అవసరమైన పలు పరికరాలు సమకూర్చడంతో పాటు, ఇతర మౌలికవసతుల కల్పనకు రూ.10కోట్లు వెచ్చించనున్నట్టు ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఆసుపత్రి పాత భవనంలో చిన్నచిన్న మరమ్మతులు ఉన్నాయని, అవికూడా త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కూటమిప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అడిగిన వెంటనే ఆసుపత్రి అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ నిధులు కేటాయించారని ఎంపీ స్పష్టంచేశారు.

కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, కందుల రమణ, ముప్పాళ హనుమంతరావు,ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, మారెళ్ళ ఇందిరా, ఆసుపత్రి కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# ప్రభుత్వం విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి : సిపిఐ




గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 6 (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల భారం ప్రజలపై మోపింది, అంతేకాకుండా గృహాలకు స్మాట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది. కూటు ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు విద్యుత్ చార్జీల బారాలను మోపడం ప్రజలు దారుణంగా మోసగించడమే, పెంచిన చార్జీలు ఉంటే తగ్గించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు శనివారం పట్టణంలో ధర్నా చేపట్టారుగతంలో చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ ఛార్జీలు పెంపకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటును అడ్డుకోవాలి, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. ఆదాని తో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జింగ్ తగ్గిస్తామని స్మార్ట్ మీటర్లు ఏర్పాటు రద్దు చేస్తామని అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ రాష్ట్రంలో సీఎం అయిన ఏడాది కాలంలోనే నాలుగు సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగ్యాలకు సంబంధించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు. గత జగన్ గారి ప్రభుత్వంలో ఆదానితో చేసుకున్న ఒప్పందాల రానున్న 25 సంవత్సరాలు దాదాపు లక్ష పదివేల కోట్ల రూ " భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష గాని, కనీస నోరు మెదపడం గాని చేయడం లేదు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఐ అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు కి శ్రీకారం చుడతామని తెలియజేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్న వారుప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు పుల్లయ్య, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఉమర్ భాష ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్ సిపిఐ నాయకులు, డైమండ్నూరు శివానంద్ ఏఐవైఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి పునీత్ మధుబాబు మల్లయ్య గురు స్వామి ఆటో సూరి బాబి పాత గుంతకల్లు హమాలీ నాయకులు, మిల్లు హమాలీ నాయకులు ట్రాన్స్పోర్ట్ అమాలి నాయకులు మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## డిగ్రీ మొదటి సంవత్సర అడ్మిషన్ పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 6 (శుభోదయం న్యూస్): ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరులు నారాయణస్వామి చేతులు మీదుగా ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కొరకు గోడపత్రికలను విడుదల చేశారు. కళాశాలలో బిఏ బీకాం బిఎస్ కోర్సులకు సంబంధించిన వివిధ గ్రూపులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.లక్ష్మయ్య తెలిపారు. కళాశాలలో ఎన్సిసి ఎన్ఎస్ఎస్ క్రీడలకు సంబంధించిన. అనేక అవకాశాలు కలిగి ఉన్నట్లు. పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన బాలికల హాస్టల్ వసతికూడా కలదని తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. అదేవిధంగా గుంతకల్ శాసనసభ్యులు గుంతకల్ ఇంచార్జ్ నారాయణస్వామి సహకారాలతో మధ్యాహ్నం భోజనం వసతి కూడా కలదు అని ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రవి శంకర్ శర్మ అధ్యాపకులు డాక్టర్ గోపి నాయక్, డాక్టర్ బాలకృష్ణ, ఎన్ నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ సురేష్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ సాయి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కలుషిత నీళ్లు తాగి ఆసుపత్రి పాలు




గుంతకల్లు ప్రతినిధి – పల్లెరామాంజనే యులు, జూలై 6 (శుభోదయం న్యూస్): గుంతకల్ పట్టణంలో 11వ వార్డు తిలక్ నగర్ ప్రజలు మున్సిపాలిటీ కలుషిత నీరు తాగి అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రి పాలైనారు. ఈ సంఘటన శనివారం జరిగి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు 11వ వార్డ్ తిలక్ నగర్ సాయి కృష్ణ ఆసుపత్రి వెనకా నివసిస్తున్న వనజ, స్వాతి, దీపిక, గీత, భరత్ ఐదు మంది మున్సిపాలిటీ కుళాయిల ద్వారా వస్తున్న పురుగుల పట్టిన కలుషిత నీరు తాగి ప్రాణాపాయ స్థితిలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న గుంతకల్ సిపిఎం పార్టీ బృందం వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి డ్యూటీ డాక్టర్ సల్మాన్ ని ఆ ఐదు మంది ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది పట్టణవ్యాప్తంగా గత నెల రోజుల నుండి అన్ని ప్రాంతాలలో మున్సిపాలిటీ కొళాయిల ద్వారా వస్తున్న నీరు బురద మట్టి రంగులో నీరు రావడం, మురికి కాలువ వాసన రావడం, నీటిలో పురుగులు రావడం జరుగుతుంది. ఎనిమిది, తొమ్మిది రోజులకు ఒక్కసారి నీరు రావడం వలన రెండు రోజులకే నీటిలో పురుగులు పడుతున్నాయని మే నెల 26వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు సిపిఎం పార్టీ పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో పట్టణంలో అనేక వార్డులు పర్యటించి కలుషిత నీటి సమస్యను అలాగే పలు సమస్యలు పరిష్కరించాలని జూన్ రెండవ తేదీన మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి పలు వార్డుల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రాల రూపంలో ఇవ్వడం జరిగింది అయినా కూడా మున్సిపల్ కమిషనర్, మరియు నిర్లక్ష్యం వలన ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయకపోవడం వలన ఈరోజు ఐదు మంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు దీనికి పూర్తిగా ప్రభుత్వం, మున్సిపల్ కమిషనర్ దే బాధ్యత అని హెచ్చరించారు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలపై నిర్లక్ష్య వైఖరి వదిలి యుద్ధ ప్రాతిపతిన ప్రజలందరికీ సురక్షితమైన మంచినీటిని వదలాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలందరినీ కలుపుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు జగ్గిలి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు రాము నాయక్,షబ్బీర్, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వై. శ్రీనివాసులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : ఏఐటియుసి



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఈ నెల 9వ తేదీన కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గుజ్జులు ఎలమందారెడ్డి భవన్ లో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మస్తాన్ రావు మాట్లాడుతూ కార్మికుల హక్కులను, చట్టాలను హరించే లేబర్ కోడ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ ,అవుట్ సోర్సింగ్, అప్రెంటిస్ కార్మికుల ను పర్మినెంట్ చేయాలి. కనీసపు వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి ప్రభుత్వం ప్రవేట్ సంస్థల్లో అమలు చేయాలి. ఎన్పీఎస్ , సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి. ప్రభుత్వ రంగా సంస్థలో ప్రైవేటీకరణ ఆపాలి. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి పిఎఫ్, ఐ ఎస్ ఐ ,గ్రాట్యూటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధరలు చట్టబద్ధం చేయాలి . ఉపాధి హామీ పథకంలో 200 పనిరోజులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# యువ వైద్యులపై పోలీసుల దాడి అత్యంత దారుణం

## - ఇంచార్జి దద్దాల



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసుకోనివచ్చిన విద్యార్థుకు ఏపీ మెడికల్ కౌన్సిల్ పి ఆర్ నెంబర్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని వైయస్ఆర్సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు.. దీనిపై యువ డాక్టర్లు ప్రభుత్వాన్ని వేడుకున్నా ఫలితం లేదని,పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వద్ద శాంతియుతంగా న్యాయపరమైన డిమాండ్స్ తో నిరసన తెలుపుతున్న యువ డాక్టర్ల పై చంద్రబాబు ప్రభుత్వం పోలీసులతో దాడి చేయించడం అత్యంత దారుణమని ఇంచార్జి దద్దాల నారాయణ మండిపడ్డారు..విద్యార్థులపై భౌతిక దాడులు చేయడం అన్యాయమని,విదేశాల్లో చదువుతున్న మెడికల్ గ్రాడ్యుయేట్ విషయంలో ప్రభుత్వం కిరాతకంగా వ్యవహరిస్తుందని,అన్ని అర్హతలు ఉన్న వారికి పిఆర్ నెంబరు ఇస్తే తప్పేంటి, విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..మహిళా వైద్య విద్యార్థులను పోలీసులు జుట్టు పట్టి లాగి అతి దారుణంగా రోడ్డుపై ఈడ్చుకెళ్లడం కాలితో తన్నటం లాంటివి చేయడం దారుణమని అన్నారు..దీనిపై వైద్య శాఖ మంత్రి వెంటనే స్పందించి వైద్య విద్యార్థులకు వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు..వైద్య విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని,ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు..

## అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, వడ్లమూడి

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ప్రసిద్ధి చెందిన అభయ ఆంజనేయ స్వామి (నాయకుడి గుడి) దేవస్థానంలో శనివారం శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు విఠల కుమారస్వామి సారధ్యంలో దారపనేని చంద్రశేఖర్, వడ్లమూడి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకోల్లు అంకయ్య, కాకోల్లు సాయిబాబు, రమణయ్య అండ్ బ్రదర్స్, గొడుగులూరి అంకయ్య (బొట్టు) గోపీచంద్, మాలకొండ రాయుడు, అండ్ బ్రదర్స్ అండ్ సన్స్, మన్నం వెంకటస్వామి, కాకర్ల మహేశ్వర రావు,దారపనేని రాజేంద్రప్రసాద్, యరశింగు రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, వడ్లమూరి వారి కుటుంబ సభ్యులు, గొడుగులూరి వారి కుటుంబ సభ్యులు, కాకర్ల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులైనారు.

# విద్యార్థులకు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం




దోర్నాల, మండల రిపోర్టర్ – ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం రామచంద్ర కోట గ్రామం జడ్పీ హైస్కూల్ వై చెర్లోపల్లి హై స్కూల్ చిలక చర్ల ఎలిమెంటరీ స్కూల్ నందు విద్యార్థులకు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం ర్యాలీ శనివారం జరిగింది. మలేరియా సూపర్వైజర్ కందుల ఇజ్రాయేల్ ఎం పి హెచ్ ఎ జెడ్ వెంకటేశ్వర రెడ్డి ఎం పి హెచ్ ఎ బూదాల విల్సన్ లు మాట్లాడుతూ భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. ప్రతిరోజు ఉదయంనే లేచి చదువుకోవాలన్నారు. క్రమశిక్షణ తో మెలగాలి అని అన్నారు. స్కూలు పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకోవాలన్నారు. నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. చెంచు గిరిజనులు ప్రతి ఒక్కరు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. కొబ్బరి బోండాలలో టైర్లలో నీరు లేకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వచ్చినప్పుడు వెంటనే డాక్టరుచేత పరీక్షలు చేయించుకొని డాక్టరు ఇచ్చిన మందులోనే వాడాలన్నారు. పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కోట ప్రధానోపాధ్యాయుడు ఆశ కార్యకర్తలు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని ప్రారంభించిన ఎరిక్షన్ బాబు

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్డులో నూతన గిరిజన కళాశాల బాలికల హాస్టల్ ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. నియోజకవర్గంలోని గిరిజన విద్యార్థినులకు ఈ వసతి గృహం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహ ఏర్పాటుకు సహకరించిన



సీఎం చంద్రబాబు మంత్రులు నారా లోకేష్ గుమ్మడి సంధ్యా రాణి , డోలా బాల వీరాంజనేయ స్వామి గారికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట : యార్లగడ్డ





గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండల రంగన్నగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్రావ్ గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఏడాది కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల వడ్డీని 13 నుంచి 11 శాతాన్ని తగ్గించటంతోపాటు స్త్రీ నిధి ద్వారా రూ.4,500 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. మహిళలపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గించేందుకు, గంజాయి రవాణా అరికట్టేందుకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఈ పథకాన్ని అందించినట్లు యార్లగడ్డ వివరించారు. ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. కోడూరుపాడు గ్రామంలో వేర్వేరు ప్రమాదాల్లో గాయపడిన అర్నేపల్లి సూరిబాబు, చందు సూర్యనారాయణ లను, ప్రమాదం నుండి కోలుకున్న వీర్ల బసవేశ్వరరావు లను యార్లగడ్డ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసుకుర్తి రంగా మణి ఎంపీటీసీ సభ్యులు పూసులూరు లక్ష్మి నారాయణ, నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, దయ్యాల రాజేశ్వరావు, పుట్టా సురేష్, ముల్పూరు సాయి కళ్యాణి, మాదేపల్లి రామ, టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పల్లగాని విరా ఆంజనియాలు, కాసుకుర్తి వేణు బాబు, కనికెళ్లి శేషగిరి రావు, చిలకపాటి శ్రీనివాసరావు, వేణిగళ్ల జ్ఞాన శేఖర్, చిన్నలా చిన్న, కాటూరి విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు

పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):
పామూరు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పామూరు మండల ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ నాగూర్ భాష 30 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భముగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసిన వైస్సార్సీపీ నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్లా విజయ భాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాషా, కో ఆప్షన్ నాయబ్ రసూల్, కనిగిరి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ గయాజ్, గడ్డం వెంకట కృష్ణ రెడ్డి, కోట వెంకట కృష్ణ రెడ్డి, దండు నారాయణరెడ్డి, షేక్ రసూల్, షేక్ కాలేషా, దగ్గుల మాలకొండా రెడ్డి, మితికల బాలకృష్ణ,షేక్ ఖాజావలి మంద మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పామూరు ఏపీటిఎఫ్ అధ్యక్షులుగా మేకల శ్రీనివాసులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) మండల శాఖ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ ఎన్నికల్లో మేకల శ్రీనివాసులు గ అధ్యక్షులుగా మరియు షేక్ ఖాజా మస్తాన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల ప్రక్రియను జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ గారు ఎన్నికల అధికారిగా పర్యవేక్షించారు. సభ్యుల సమగ్ర సహకారంతో ఎన్నికలు సజావుగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబడ్డాయి. కమిటీ సభ్యులు గా టీ సత్యనారాయణ, ముప్పూరి మాల్యాద్రి, పి బాలాంజనేయులు, మచ్చ ప్రసాద్, గంధం ప్రసాద్, జి వినోద్, యం ఓంకారం, టీ అరుణ కుమారి, ఏ సంజీవ రాణి, జి నారాయణమ్మ ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి జిల్లా నాయకత్వం హార్దిక శుభాకాంక్షలు తెలియజేసింది. ఎన్నికల అనంతరం నాయకులు విద్యా రంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ ఖాదర్ వలి పాల్గొన్నారు.

# కనిగిరి సబ్ - డివిజన్లోని పలు పోలీసు స్టేషన్లను తనిఖీ చేసిన.... ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్





పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): సాధారణ తనిఖీల్లో భాగంగా కనిగిరి సబ్ – డివిజన్ పరిధిలోని పామూరు, చంద్రశేఖర్ పురం మరియు వెలిగండ్ల పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ గారు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు, పలు రికార్డ్స్, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సంఘటనలపై, ప్రజా పిర్యాదు వేగంగా స్పందించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. రహదారి వెంట భద్రతను బలోపేతం చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్ /కళాశాలల్లో అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టాలు, గురించి, అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలు అత్యాశకు పోవద్దు సైబర్ మోసాల బారిన పడుద్దు, ఏది ఊరికే రాదు అని గ్రహించాలి, అపరిచితులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగిన, బహుమతులు, తక్కువ వడ్డీ రుణాలు, ప్రభుత్వ పథకాలు అంటూ ఆశ చూపితే సైబర్ మోసగాడు అని గుర్తించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ప్రయాణ సమయంలో జాగ్రతగా ఉండాలి మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, నిర్లక్ష్యంగా ఉండవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు, వాహనదారులు వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పాటించాలని కోరారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ గారు సూచించారు.జిల్లా ఎస్పీ గారు వెంట నిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సీఐ బీమా నాయక్ మరియు సిబ్బంది ఉన్నారు.

# ఎం ఆర్ పి ధరలకు మాత్రమే ప్రత్తి విత్తనాలు అమ్మకం జరపాలి

## విత్తన దుకాణదారులకు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్యారాణి




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లాపిడుగురాళ్ల పట్టణంలోని విత్తన దుకాణదారులకు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్యారాణి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఎం ఆర్ పి ధరలకు మాత్రమే ప్రత్తి విత్తనాలు అమ్మకం జరపాలని, బిటి–3 ప్రత్తి విత్తనాలు అమ్మిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని విత్తన డీలర్ల అందరికీ సూచనలు ఇచ్చారు.అలాగే, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్ బీవై), వాతావరణ పంటల భీమా (ఆర్ డబ్ల్యుబిసిఐఎస్) పేరిట రెండు పథకాలు ప్రవేశపెట్టింది రైతులు గడువులోపు బీమా ప్రీమియం చెల్లించి పంట నష్టపోయినప్పుడు ఆర్థికంగా సాయం పొందవచ్చు. పిఎంఎఫ్ బీవై పథకం కింద దిగుబడి ఆధారంగా వరి కంది మిర్చి మూడు పంటలను ఖరీఫ్ కాలానికి గుర్తించారు. వరి పంటకు గ్రామాన్ని భీమా యూనిట్ గా కంది మిరప పంటలకు మండలాన్ని భీమా యూనిట్ గా పరిగణిస్తారు. పల్నాడు జిల్లాలో ఫ్యూచర్ జనరల్ అనే కంపెనీ బీమా ఏజెన్సీగా పనిచేయనుంది. ఆర్ డబ్ల్యుబిసిఐఎస్ పథకం కింద పలనాడు జిల్లాలో పత్తి పంటను మండలం యూనిట్గా గుర్తించారు పత్తి పంటకు ఎకరాకు ప్రీమియం రూ.1900, వరికి ఎకరాకు ప్రీమియం రూ. 80, కంది పంటకు ఎకరాకు ప్రీమియం రూ. 40 మరియు మిరప పంటకు ఎకరాకు ప్రీమియం రూ. 360 చెల్లించాలి. దరఖాస్తు విధానం: జూన్ నుండి పంట రుణాలు తీసుకున్న రైతులకు ఇచ్చిన రుణం నుంచి బ్యాంకు సిబ్బంది ప్రీమియం సొమ్ము మినహాయించి బీమా కోసం జమ చేస్తారు పంట రుణం తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నేషనల్ క్రాఫ్ ఇన్సూరెన్స్ పోర్టల్ లో ఖరీఫ్ నుంచి నమోదు చేసుకోవచ్చు. కావలసిన పత్రాలు: రైతు ఆధార్ కార్డు, భూమి పత్రాలు, కౌలు రైతు అయితే సిసిఆర్సి పత్రం, రైతు డిక్లరేషన్ లేని పక్షంలో పంట వేసినట్లు ధ్రువీకరణ పత్రం, రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది జారీ చేస్తారు. ఈ పంట నమోదు చేసుకున్న పత్రం, సెల్ ఫోన్ నెంబర్, రైతు బ్యాంకు పొదుపు ఖాతా పత్రాలు అవసరం.

# మున్సిపల్ కమిషనర్ పేదవారంటే అంతా చులకన

## కలుషితమైన మంచినీరుతో అస్వస్థకు గురైన పేద ప్రజలు

### - కమిషనర్ తీరుపై ధ్వజమెత్తిన నైరుతి రెడ్డి

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 6 (శుభోదయం న్యూస్):



పేదలంటే అంత చులకన కలుషితమైన మంచినీటితో పేద ప్రజల జీవితాలతో ఆటలాడుతారా అంటూ మున్సిపల్ కమిషనర్ పై వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు కలుషితమైనమంచినీటిని ఇస్తున్నారా ఇదెక్కటి దుర్మార్గం అంటూ నైరుతి రెడ్డిశనివారం రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో కలుషిత నీరు తాగి ఆసుపత్రి పాలైన 11వ వార్డుకుచెందిన ప్రజలను పరామర్శించారు వారు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను శుభ్రపరచకుండా అలాగే నీటిని వదులుతున్నారని దీంతో ప్రజలు విరోచనాలు వాంతులు వంటి వాటితో ఆసుపత్రి పాలో అవ్వడం అవ్వడం చాలా బాధాకరమన్నారు మున్సిపల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆ హెచ్చరించారు.

# ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## విశాఖపట్నం వైయస్సార్సీపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న.. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): సంవత్సర కాలంగా మహిళలకు ఆడబిడ్డ నిధి,తల్లికి వందనం ,నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం,నిరుద్యోగ భృతి,ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే,వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం రుషికొండ ఏ 1 కన్వెన్షన్ హాల్ లో విశాఖపట్నం జిల్లా విస్తృత స్థాయి సమావేశం లో కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకుండా నిరుద్యోగ యువతీ యువకులకు చంద్రబాబు నాయుడు మోసం చేశారని అన్నారు.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదని రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి 3 వేలు చొప్పున ఏడాదిలో 36 వేలు ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా గత సంవత్సరం ప్రతి విద్యార్థికి 15000 వేల చొప్పున అమ్మ ఒడి ఇవ్వకుండ మహిళలకు మోసం చేశారని ఆరోపించారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు ఇస్తామన్న 1500 అవి కూడా ఇవ్వలేదని అన్నారు.
సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదైన ఒక్క హామీని కూడా అమలుచేయలేదని అన్నారు. పేద ప్రజల సంక్షేమం జగన్ తోనే సాధ్యమని కదిరి బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు,శాసన మండలి సభ్యులు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ,జిల్లా పార్టీ అధ్యక్షుడు కె కె రాజు, తదితరులు పాల్గొన్నారు.




# ఎయిమ్స్‌లో 13 మంది విద్యార్థులపై చర్యలు

**మంగళగిరిలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లో ర్యాగింగ్ కు పాల్పడిన 13 మంది విద్యార్థులపై చర్యలు తీసుకున్నట్లు ఎయిమ్స్ అధికార ప్రతినిధి డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి చెప్పారు.**



మంగళగిరి:
ఎయిమ్స్ లో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ర్యాగింగ్ కు పాల్పడినవారిని ఆరు నెలల నుంచి ఏడాదిన్నరపాటు సస్పెండ్ చేయడంతోపాటు ఒక్కొక్కరికి రూ.25వేలు జరిమానా కూడా విధించనట్లు తెలిపారు. ఆ విద్యార్థులను వసతి గృహం నుంచి పూర్తిగా బహిష్కరించినట్లు చెప్పారు. సస్పెన్షన్ కాలం పూర్తి అయిన తర్వాత కూడా వారు హాస్టల్ లో ఉండే అవకాశం లేదన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. ఈ ర్యాగింగ్ పై ఇతరత్రా ఆరోపణలను ఆయన ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారి పేర్లు బయటకు చెప్పడంలేదన్నారు




# విద్యుత్ చార్జీలు పెంచితే ఉద్యమిస్తాం

### -ప్రభుత్వానికి సిపిఐ హెచ్చరిక

పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: స్మార్ట్ మీటర్లు , ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు పెంపుపై ప్రభుత్వం పునరాలోచించుకోవాలని లేనిపక్షంలో వీధి పోరాటాలకు సైతం వెనుకాడబోమని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు హెచ్చరించారు. విద్యుత్తు చార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వారు శనివారం నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేయాలని, అదానీతో సోలార్ విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని, ట్రుఅఫ్ ఛార్జీలు రద్దు చేయాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ చార్జీలు ప్రజలకు షాక్ లు కొడుతున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 4 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి కోట్లాది రూపాయల భారం ప్రజలపై మోపారని నిప్పులు చెరిగారు. ఆదానీ విద్యుత్ ఒప్పందం వల్ల వచ్చే పాతికేళు నెల నెలా ప్రజలు అదనంగా డబ్బు కట్టాల్సిందే నని దీనిపై పునరాలోచించాలని ఆయన కోరారు. ఒక్కో స్మార్ట్ ర్ట్ మీటరుకు 18 వేలు ఖర్చవుతోందని దీన్ని ఎవరిపై రుద్దుతారని ప్రశ్నించా రు. నెలా నెలా ఇచ్చే విద్యుత్ బిల్లులో స్మార్ట్ మీటర్లు బిల్లులు సైలెంట్ గా కలిపేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్మార్ట్ మీటర్లతో కరెంట్ యూనిట్లు రెండు, మూడు రెట్లు అదనంగా నమోదవుతాయని, వాటిని బిగిస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అనంతరం సబ్ స్టేషన్ సిబ్బంది బి.హనుమంతు, ఎ.వి.వి.సత్యనారాయణలకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు వర్మ, నాగరాజు నాగలక్ష్మి, ఎస్.వరలక్ష్మి, ఎస్.భవాని, కె.లక్ష్మి, కె.పోలమ్మ జి.రాంబాబు పాల్గొన్నారు.

# ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

### -జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్



పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో వైద్యులు అందజేస్తున్న సేవలో ప్రశంసనీయమని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఆయన సందర్శించా రు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య పరిరక్షణకు పలు చర్యలు తీసుకుందన్నారు. ప్రజలకు సేవలు అందించే వైద్యుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆసుపత్రిలో ఏదైనా సంఘటన చోటుచేసుకున్న ప్పుడు నిజ నిర్ధారణ చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. రోజు అధిక సంఖ్యలో రోగులను పరీక్ష చేయడం వలన వైద్యులు వారి వృత్తిలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటారన్నారు. ప్రస్తుతం వైద్యుల కొరత ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉన్న వైద్యులు రోగులకు ఇటువంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందజేస్తున్నారు అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడే వైద్యులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ కీర్తి, వర్తనపల్లి కాశీ, తోట రాజా, పాలూరి వెంకటేశ్వరరావు, అడబాల నారాయణమూర్తి, పుల్ల బాబి, చాపల రమేష్, కాళ్ల గోపికృష్ణ, నీలిపాల దినేష్, బడుగు పెద్ద, మద్దాల మణికుమార్, ముఖేష్, యంట్రపాటి రాజు, పెంట రాజేశ్వరి, ఎర్ర శీను, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిఒ నెంబర్ 51 ప్రతులను దగ్ధం

### -హైడ్రో పవర్ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేయాలి.!

### -ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.

అల్లూరిజిల్లా, హుకుంపేట:
అనంతగిరి మండలంలోని పెదకోటలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన జి ఒ నెంబర్ 51ని రద్దు చేయాలని, ఆదివాసీ గిరిజన సంఘం, హుకుంపేట మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జి వో పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల్దేవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదివాసుల ప్రత్యేక హక్కులు, చట్టాలను తుంగలో తొక్కి 5వ షెడ్యూల్ ప్రాంతంలో గల అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అదానీ కంపెనీకి అనుమతులు మంజూరు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వం తక్షణమే అనుమతులు వెనక్కి తీసుకోవాలని, ఏకపక్షంగా, దొడ్డిదారిన తీసుకువచ్చిన జి ఒ నెంబర్ 51 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం తీవ్రపరిణామలను ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులు,పి.సోమన్న,టి క్రిష్ణరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణరావు. వైస్ ఎంపీపీ ఎస్. కొండలరావు సంఘ నాయకులు పి లింగమూర్తి, కె ఆనంద్ కుమార్ కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు






## ఫర్టిలైజర్ షాపుల యజమానులకు సమావేశం నిర్వహించిన ఏడిఏ సనాఉల్లా

తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో శనివారం కొక్కంటి క్రాస్ తనకల్లు ఎరువుల దుకాణాల యజమానులతో ఏ డి ఏ సనావుల్లా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాలు యజమానులు రైతులకు ఎంఆర్పి రేట్లకే ఎరువులు పిచికారి మందులు అందజేయాలన్నారు ఎరువు దుకాణం లో బోర్డు ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని ఆయన తెలిపారు రైతులకు అధిక రేట్లు అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఓ భారతి ఏఈఓ ప్రశాంతి ఎరువు దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త ఎలా వేరు చేయాలో అవగాహన కల్పించిన ఎంపీడీవో




తనకల్లు మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):
ఆంధ్రప్రదేశ్ కమిషనర్ ఆదేశాల ప్రకారం తనకల్లు మండలంలోని తనకల్లు గ్రామపంచాయతీ పరిధిలో వున్న ఇందిరా నగర్ లో ఉదయం 9 గంటలకి కి ఎస్ డబ్ల్యూ ఎం క్రింద జరుగుచున్న డోర్ టు డోర్ డైలీ గార్బేజ్ కలెక్షన్, మరియు తడి /పొడి చెత్తను గృహిణులు అందించు విధానంను శనివారం ఎంపీడీఓ రామా నాయక్ పరిశీలన చేశారు, మహిళలకు ఈ విధానం పై అవగాహనను గమనించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామానాయక్ మరియు తనకల్లు పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు జర్నలిస్టులు కృతజ్ఞతలు

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

హనుమాన్ జంక్షన్, శుభోదయం న్యూస్: జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరిన ఏకైక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాత్రమే. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరటం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించారు. వెంటనే మంత్రి వర్గ కమిటీని నియమించారు. ఈ సందర్బంగా జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేస్తూ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ అమరావతి కార్యవర్గ సభ్యులు బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో శనివారం సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు శాలువా కప్పి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు జర్నలిస్ట్ లు కృతజ్ఞతలు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ అమరావతి అధ్యక్షులు కోట సురేష్, కార్యదర్శి ఇంటి దేవసహాయం, సహాయకార్యదర్శి తిరుమలశెట్టి రవి, ట్రెజరర్ షేక్ కరీం బాషా, కార్యవర్గ సభ్యుడు లక్ష్మణరావు, సభ్యులు నూకల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# యార్లగడ్డకు జర్నలిస్టుల సన్మానం

గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) :
జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావును జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ గత అసెంబ్లీ సమావేశాల్లో వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరటం తోపాటు వారి సమస్యలు ప్రస్థావించారు. ఈ మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించడంతోపాటు మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించడం పట్ల జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేశారు. ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో శనివారం రాత్రి సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ కు జర్నలిస్టులు శాలువా కప్పి, పుష్ప గుచ్చాలు, జ్ఞాపికను అందించి సన్మానించారు. తమ నివేశన స్థలాల సమస్య పరిష్కారానికి కృషిచేసిన యార్లగడ్డకు జర్నలిస్టు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా యార్లగడ్డ వీరికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, మలిశెట్టి సుబ్రమణ్యం, గోవాడ సునీల్ ,ధరావత్ హరికృష్ణ, భాగ్యరాజు, పవన్, కోటేశ్వరరావు, వడ్డీ సురేష్, నల్లగంచు రామకృష్ణ, రాజగోపాల్, కిషోర్, రెడ్డి రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు (సీ ఎం ఆర్ ఎఫ్) చెక్కుల పంపిణి చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి





జీలుగుమిల్లి : (శుభోదయం న్యూస్)
బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక సహకారంగా సీయం సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు ఆయన క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు సీయం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. బడుగు బలహీన వర్గాల కు ఎన్డీఏ ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తోందని,ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేయటం ఆనంద దాయకమన్నారు. పేద ప్రజల ఆరోగ్య విషయం పట్ల శ్రద్ధ చూపించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాత్రమే అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పాలోజి దుర్గ ప్రసాద్, కక్కిరాల ఉపేంద్ర కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసన్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పండ్ల చెట్లు పంపిణి

తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర( శుభోదయం న్యూస్):
తనకల్లు మండల పరిధిలోని తవలం పంచాయతీ, గ%శీ%దోడివారిపల్లి క్లస్టర్ లో వాసన్ సంస్థ ఆధ్వర్యంలో 23 మంది రైతులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ూ%3 వనాలు అనే ప్రోగ్రాం ఒకటి సంస్థ రైతులకోసం ఏర్పాటు చేశామన్నారు. ఆహారం, ఆరోగ్యం, ఆదాయం అని %ూ%3 వనం యొక్క ఆవశ్యకతను రైతులకు వివరించాసారు. ప్రతి రైతుకు 21 ఒక మొక్కలు అందజేశామ్మన్నారు.ఇరవై ఐదు సెంట్లులో మొక్కలు తో పాటు ఆకు కూరలు, తీగజాతి,దుంప జాతి వి రైతులకు అందజేస్తామన్నారు. ఈ పద్ధతులు అన్ని పూర్తి ప్రకృతి వ్యవసాయ పద్దతిలో జరుతాయి అనిన్నారు. మామిడి 2,జామ 2,సపోటా 2,అల్లనేరేడు 2,నిమ్మ 2, దానిమ్మ 2,డ్రాగేన్ ఫ్రూట్స్ 2, వాటర్ ఆపీ ల్2, అంజూర 2,స్టార్ ఫ్రూట్1,ఉసిరి1 రైతులకు అందజేశాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసన్ సంస్థ జి, పి,కోఆర్డినేటర్స్, శీనప్ప,లక్ష్మి నారాయణ, ఎక్స్ ఎంపిటిసి రమణయ్య, బండిచెన్న కృష్ణ, వెంకటమల్ రెడ్డి, కిష్టప్ప,శంకర్ రెడ్డి, బాలాజీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు సహకార రంగాల్లో శిక్షణ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన, సురేష్,(శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 వేడుకల్లో భాగంగా శనివారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన “ఏ పేడ్ మాకే నామ్ పే”వనమహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం జరుపుకుంటారని సహకార స్ఫూర్తిని సహకార ఉద్యమం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సహకార సంస్థలపై అవగాహన పెంచడం వాటి విజయాలు, అంతర్జాతీయ సంఘీభావం,ఆర్థిక సామర్థ్యం,సమానత్వం,ప్రపంచ శాంతి యొక్క ఆదర్శాలను ప్రోత్సహించడం దీని లక్ష్యం అన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రకటన ప్రకారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 కింద ఈ వేడుకలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. సహకార సంస్థల పాత్రను వాటి ప్రయోజనాలను సామాజిక ప్రభావాన్ని విశ్వవ్యాప్తంగా తెలియజేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. 2012లో మొదటి అంతర్జాతీయ సహకార సంవత్సరం నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర మొత్తం ఈ వేడుకలు నిర్వహించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సహకార శాఖ అధికారులు,నాబార్డ్,రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతినిధులు పాల సమాజం అంతర్జాతీయ సహకార వేడుకల్లో పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా సహకార బ్యాంకులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రుణ కల్పన,ఎరువుల సరఫరా, మార్కెటింగ్ వంటి సేవలు రైతులకు అందజేస్తున్నాయని డైరీ హౌసింగ్ వినియోగదారుల వంటి అనేక రంగాల్లో ఈ సహకార సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని అన్నారు. తెలంగాణలో మహిళా సహకార సంఘాలు స్వయం సహాయక సమూహాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. యువతకు సహకార రంగాల్లో శిక్షణ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని రైతుబంధు భీమ వంటి పథకాలు సహకార సంస్థల సహకారంతో సమార్ధవంతంగా అమలవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మాలోతు వాల్య నాయక్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ విజ్జిన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల, నరసయ్య మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, మైస బిక్షపతి, బండారి దేవేందర్ షబ్బీర్ పెండెల ఉపేందర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గుగులోత్ రాజునాయక్‌కు అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్

## నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ఘన సన్మానం




రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండలం రామన్నగూడెం తండాకు చెందిన అర్థశాస్త్ర పరిశోధక విద్యార్థి,కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గిరిజన నేత, తెలంగాణ ఉద్యమకారుడు అనునిత్యం విద్యార్థుల హక్కుల సాధనకై నిరంతరం పాటుబడిన గుగులోత్ రాజునాయక్ గారికి కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా ఈరోజు హన్మకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు గౌరవ శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ గారు ఆత్మీయ సత్కారం చేశారు. కాకతీయ యూనివర్సిటీ వేదికగా తెలంగాణ ఉద్యమంతో పాటు ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను తెలంగాణ ప్రజలకు తెలియజేయడంలో, చైతన్యపరచడంలో పోరాడడంలో ముందుండి తెలంగాణ గిరిజన ప్రజలు , విద్యార్థుల, యువకుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుబడిన రాజునాయక్ గారిని అభినందిస్తూ పేద, బలహీన వర్గాల నుంచి యూనివర్సిటీ ఉన్నత విద్యను అభ్యసించి అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందడం ఒక గిరిజన బిడ్డగా చాలా గర్వంగా ఉందని అన్నారు. మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన కష్టనష్టాలకు భయపడకుండా వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుంటూ అంచలంచలుగా ఉన్నత విద్యను అభ్యసించి నిరంతరం సమాజంలో జరుగుతున్న అసమానతలపై ప్రశ్నిస్తూ ఇటు సమాజ సేవలోనూ, అర్థశాస్త్ర విభాగంలో పరిశోధనలు చేస్తూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు నూతన వంగడాలను చిన్న సన్నకారు రైతులు ఉత్పత్తిని పెంచుకుంటూ ఎలా లాభదాయకంగా వ్యవసాయం చేయాలో అనే అంశంపై పరిశోధన చేసి ఆహార పంటలను, వాణిజ్య పంటల లాభదాయకమైన ఉత్పత్తిని ఎలా పొందాలి అనే అంశంపై లోతైన పరిశోధన చేయడం నిజంగా గొప్ప విషయమని జాటోద్ హుస్సేన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాలోత్ రమేష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్ నాయక్, భారతీయ జనతా యువమోర్చా కార్యదర్శి మదన్మోహన్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు నాను నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఐటిలో 5వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహణ

## 1200 మందికి పైగా విద్యార్థులకు పట్టాలు ప్రదానం






హైదరాబాద్, శుభోదయం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రఖ్యాత ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో ఒకటైన చైతన్య భరతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , గండిపేట, హైదరాబాద్‌లోని తన విస్తృతమైన క్రికెట్ మైదానంలో 5వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను జూలై 4న అట్టహాసంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తీర్ణత సాధించిన 1200 మందికి పైగా విద్యార్థులు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి గారు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్, తన ముఖ్యోపన్యాసంలో విద్యార్థులను అభినందిస్తూ, నూతన ఆవిష్కరణలు, అంతరశాఖలలో సమన్వయంతో అభ్యాసం, నైతిక నాయకత్వం, మరియు సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. “ఈ పట్టభద్రత అంతిమం కాదు %-% ఇది మీ జీవిత ప్రయాణానికి శుభారంభం,” అని ఆయన పేర్కొన్నారు. గౌరవ అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్ష నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె. శశికాంత్ గారు మరియు ఇన్ఫోసిస్ లిమిటెడ్‌లో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు డెలివరీ పార్ట్నర్ శ్రీ విద్యాసాగర్ నరసింహన్ పవూర్ గారు పాల్గొన్నారు. వారు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరిశ్రమల్లో అవకాశాలు, కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలు, మరియు నిరంతర విద్య యొక్క ప్రాధాన్యత గురించి విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిబిఐటి డైరెక్టర్లు మరియు సలహాదారులు కూడా సభను ఉద్దేశించి ప్రసంగించారు. వారు విద్యార్థులు, అధ్యాపకులు మరియు తల్లిదండ్రుల కృషికి అభినందనలు తెలుపుతూ, సంస్థ అభివృద్ధికి అందరి భాగస్వామ్యాన్ని గుర్తించారు. విద్య, పరిశోధన, సామాజిక బాధ్యతలు కలగలిసిన సమగ్ర అభివృద్ధి దిశగా సిబిఐటి తీసుకుంటున్న ముందడుగులను వివరించారు. సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు గారు తన అధ్యక్షీయ భాషణంలో విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల మరియు సిబిఐటి విద్యా ప్రమాణాల్లో విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. “సి బి ఐ టి మంచి పౌరులను తయారు చేసే విద్యా విధానాన్ని అనుసరిస్తూ, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించే విధంగా పనిచేస్తుంది,” అని ఆయన అన్నారు. ఈ వేడుకలో విద్యార్థుల కళా ప్రదర్శనలు, అతిథుల స్వాగతం, పట్టాల ప్రదానం, ప్రత్యేక సన్మానాలు, మరియు జాతీయ గీతంతో ముగింపు కార్యక్రమం నిర్వహించబడింది. సమర్పిత ఓటు ఆఫ్ థ్యాంక్స్‌తో ఈ సాంస్కృతిక, విద్యా వేడుక విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం సిబిఐటి యొక్క విద్యా స్థాయిని, దృక్పథాన్ని, మరియు భారత భవిష్యత్తు పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే విధానాన్ని ప్రతిబింబించిందిని కళాశాల పి ఆర్ ఓ డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ తెలిపారు.

# తిర్యానీ మండలంలో ఘనంగా ఆషాడ మాస బోనాలు

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, శుభోదయం న్యూస్:

తిర్యాని మండలంలో గురువారం రోజున శ్రీ సమ్మక్క- సారలమ్మ ఆలయ పూజారులు బొమ్మగోని సత్య గౌడ్, కరిగంటి బాపుల ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలతో నిర్వహించే ర్యాలీలో శివసత్తులు ఆటలు, వారు చేసిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం ఆలయ పూజారులైన సత్య గౌడ్ కరిగంటి బాపు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆషాడ మాసంలో ప్రత్యేకంగా అమ్మవార్లకు బోనం సమర్పించే కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈ ఆషాడ మాసం సందర్భంగా శివసత్తులు ఆటలు విన్యాసాలతో అమ్మవార్లను ప్రసన్నం చేసుకుంటూ మండలంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పండి ప్రజలంతా సంతోషాలతో గడపాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమరి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నుండి పెద్ద ఎత్తున శివసత్తులు తరలివచ్చారు.





# నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## -ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ బచ్చలి అభిరామ్

శుభోదయం న్యూస్, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: జిల్లా కేంద్రంలో విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ డిమాండ్ చేశారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నారాయణ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా, యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నరాని నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పుస్తకాలు అమ్ముతున్నారని డీఈఓ, ఎంఈఓకి సమాచారం ఇచ్చినా స్పందించడం లేదన్నారు. నారాయణ విద్యా సంస్థలలో ఎట్లాంటి ప్రభుత్వాల అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు బుక్కులు, పెన్నులు, షూ, టై బెల్టు వంటి అక్రమంగా అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారన్నారు. జీవో 1, 10, 92, 42 లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్లో పెట్టకుండా నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నారనీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో నారాయణ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతున్నాయని, ఇది విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోందని, విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతోందని, వెంటనే అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ జిల్లా నాయకులు ప్రణయ్, నవీన్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..ం

# చిత్రకళ లో రాణిస్తున్న విద్యార్థి పంజా రంజీత్...





శుభోదయం న్యూస్, మంచిర్యాల జిల్లా ప్రతినిధి శ్రీనివాస్: జైపూర్ మండలం లోని కుందారం గ్రామానికి చెందిన పంజా రంజీత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్నాడు. అద్భుతమైన చిత్రాలు వేసిన రంజీత్ చిన్ననాటి నుండి చిన్న చిన్న బొమ్మలు వేసేవాడు. ప్రస్తుతం పాఠశాల లోని ఆర్ట్ టీచర్ చిప్పకుర్తి శ్రీనివాస్ శిక్షణ తో చిత్రకళ లో అనేక మెళకువలు నేర్చుకొని ఎన్నో కాంపిటేషన్ లకు వెళ్లి ప్రతిభ సాదించి అవార్డులు గెలుచుకున్నాడు. రంజీత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనూరాధ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రామకృష్ణ, లక్ష్మణ్ రావు, సుజాత, రామ్ రెడ్డి, స్వరూప రాణి, రాజమోగిళి, సతీష్ కుమార్, శ్రీనివాస్ లు అభినందించారు...

# పెండింగ్ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి

## -ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

వలిగొండ మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్):ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి నీతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు జీవిస్తున్నారు. వీరిలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, రాజస్థాన్,ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అలాంటి చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చట్టం చేసి వికలాంగుల రాజకీయ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి ఎదురుగట్ల రవి ఎదురుగట్ల సోలామితి ఎదురుగట్ల అంజమ్మ జెక్క సధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి పారామెడికల్ సిబ్బంది క్యాడర్ స్కీం కొరకు
# ఏసీఎంవో, జిఎంలకు వినతి




రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): తెలంగాణకు తలమానికమైన సింగరేణి సంస్థ వైద్య ఆరోగ్య విభాగంలో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది అయిన వార్డు అసిస్టెంట్స్ ఏసిఎంఒ గారిని కలసి వినతి పత్రం అందజేశారు. ఆసుపత్రిలో డాక్టర్లకు మరియు రోగులకు మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరిస్తూ పేషంట్ కేర్ లో కీలకంగా వ్యవహరిస్తున్న వార్డు అసిస్టెంట్ కి పదోన్నతుల విషయంలో తీవ్రంగా అన్యాయం జరుగుతుందని వారి దృష్టికి తీసుకెళ్లారు. కరోనా మరియు ఇతర ప్రాణాంతకమైన వ్యాధులు ఉన్న ఆస్పత్రిలో తమ సొంతవారే దగ్గరికి వెళ్లలేని పరిస్థితుల్లో రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్న వార్డు అసిస్టెంట్లు ప్రమోషన్ల విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థలో ఏడవ తరగతి ఉత్తీర్ణతతో భర్తీ అయ్యే సెక్యూరిటీ గార్డులకు టి అండ్ ఎస్ గ్రేడ్ జి ఇస్తున్నప్పటికీ పదవ తరగతి మరియు ప్రాథమిక చికిత్స సర్టిఫికెట్ హెూల్డర్స్ అయినటువంటి వార్డ్ అసిస్టెంట్ కి మాత్రం అత్యంత చివరిదైనటువంటి టి అండ్ ఎస్ గ్రేడ్ హెచ్ ఇవ్వడం వలన వారి సర్వీసు కాలంలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. సింగరేణిలో టి అండ్ ఎస్ గ్రేడ్ ఈ చేరుకోవడానికి 20 సంవత్సరాల సమయం పడుతుందని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఇదే వార్డ్ అసిస్టెంట్ లకి కోల్ ఇండియా లో టి అండ్ ఎస్ గ్రేడ్ ఈ డ్రెస్సర్ గా ఇవ్వడం వలన క్యాడర్ స్కీం లో మంచి ప్రయోజనాలను పొందుతున్నారు. ఇదేవిధంగా సింగరేణిలో కూడా క్యాడర్ స్కీమ్ ని సవరించి గ్రేడ్ ఈ ఇవ్వాలని వార్డ్ అసిస్టెంట్లు ఏసీఎమ్ఓ, జిఎం ల కి విన్నవించారు. ఇందుమూలంగా ఏ సి ఎం ఓ సానుకూలంగా స్పందించి ఇది న్యాయమైన డిమాండ్ అని ఖచ్చితంగా యాజమాన్యంతో చర్చించి, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. యూనిఫామ్ మెటీరియల్ మరియు వాషింగ్ భత్యం ఇప్పించడంలో కృషిచేసిన ఏసీఎంవో డాక్టర్ అంబిక కి వార్డు అసిస్టెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అసిస్టెంట్లు, నర్సింగ్ సూపరిండెంట్ నిర్మల కుమారి, పి ఓ ఏ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన...
# బిజెపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి





బెల్లంపల్లి టౌన్, శుభోదయం న్యూస్: భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ11 సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దారా కళ్యాణి ఆధ్వర్యంలో బజార్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చాజిల్లా అధ్యక్షులకు కోడి రమేష్ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ పాల్గొన్నారు

ప్రతి షాప్‌ను సందర్శిస్తూ వ్యాపారులు, స్థానిక ప్రజలను కలుస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమానికి తీసుకొచ్చిన పథకాలు, దేశ అభివృద్ధి కోసం తీసుకున్న కీలక నిర్ణయాల గురించి తెలియ జేస్తూ ప్రకారం నిర్వహించడం జరిగింది.

ఈ కారక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రవణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కునురాజుల అరవింద్,యర్రోజు శ్రీనివాస్, దూది ప్రకాష్, పుల్లూరి రాము , కోధాటి కళావతి, పుల్లె ప్రశాంత్, గంపల చంద్రమౌళి, జీధుల రాములు, తోటపల్లి ఓం సాయి వేల్పుల రాజయ్య కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన
# పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్, శుభోదయం న్యూస్): చిరువ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వ%శీ% ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని శనివారం వార సంతలో వ్యాపారులకు రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. పిఎం స్వనిధి పథకం వీధి వ్యాపారులకు వరమని అన్నారు. సమయానికి వాయిదాలు చెల్లిస్తూ సకాలంలో రుణం తీర్చినట్లయతే తరువాతి రుణం అంతకంటే పెద్దమొత్తంలో మంజూరవుతుందని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వడ్డీ ల బారిన పడకుండా ఉండడానికి వీధి వ్యాపారులకు ఎలాంటి హామీ లేకుండానే పి ఎం స్వనిధి రుణం





మంజూరవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం, పరిసరాల పరిశుభ్రత, కుక్క కాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. అంతకముందు యైట్ ఇంక్ లైన్ కాలనీ చేపట్టిన పిచ్చి చెట్లు, తుప్పలు, పొదల తొలగింపు పనులను కూడా ఆయన పర్యవేక్షించారు. ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లోని వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. అన్నపూర్ణ కాలనీ ప్రభుత్వ పాటశాల గోడ లపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. హెూటళ్లు , రెస్టారెంట్ ల లో పరిశుభ్రత తీరును పరిశీలించారు .నిలువ చేసిన అనారోగ్యకర పదార్థాలను గుర్తించి జరిమానా విధించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ శానిటరి ఇన్స్పెక్టర్ కిరణ్ , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా ఆర్ పి లు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# నేడు గోదావరిఖనిలో మంత్రి
# వివేక్ వెంకటస్వామి సన్మాన మహెూత్సవం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అభివృద్ధి మరియు పర్యవేక్షణ సమన్వయ కమిటీ సభ్యులు పాకాల గోవర్ధన్ రెడ్డి**

రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖని పట్టణంలో ఆర్కే గార్డెన్స్ లో సన్మాన మహెూత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ కమిటీ సభ్యులు పాకాల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. దివంగత నేత జి. వెంకటస్వామి కాకా గారు సింగరేణి సంస్థ నష్టాల ఊబిలోకి కోరుకుపోయి ఒక దశలో ప్రమాదకరంగా మారిన సమయంలో కాకా సింగరేణి సంస్థను కాపాడారు. కాక తనయుడు గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపెల్లి ఎంపీగా ఉన్న సమయంలో రామగుండం ఎరువుల కర్మాకారానికి సంబంధించిన పదివేల కోట్ల బకాయిలను అప్పటి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మాఫీ చేయడం వల్ల ఆర్ ఎఫ్ సి ఎల్ వచ్చిందని కాకా తనయుడు వివేక్ వెంకటస్వామికి మొదటిసారిగా మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందని అందులో కార్మిక శాఖ మంత్రిగా ఆయన సేవలు ఇక్కడి కార్మిక క్షేత్ర ప్రజలకు అవసరమని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక పరిశ్రమల్లో కార్మికులు పనిచేస్తున్నారని సందర్భంగా ఆదివారం గోదావరిఖని పట్టణంలోని ఆర్కే గార్డెన్స్ లో జరగబోయే వివేక్ వెంకటస్వామి సన్మాన మహెూత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మికులు, కర్షకులు, మాల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి





# పీఎం జుగా పథకంపై కళాజాత ప్రదర్శన



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, శుభోదయం న్యూస్ :
తిర్యాణి మండలంలో పీఎంజుగా, మరియు పీఎం జన్మన్ పథకల పై కళాజాత ప్రదర్శనను శనివారం డిటిడిఓ రమదేవి ఆధ్వర్యంలో మండలంలోని దంతాన్ పల్లి, సుంగపూర్, లక్ష్మిపూర్, గ్రామాలలో కళాకారులచే ప్రదర్శనను చేపట్టి ప్రజలకు పీఎంజుగా పీఎం జన్మన్ పథకాలపై అవగాహన కల్పించారు దంతాన్ పల్లి గ్రామంలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన గంగారం గుస్సాడి బృందంతో అక్కడి ఉన్న ప్రజలకు ఈ పథకాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా డి టి డి ఓ రమాదేవి మాట్లాడుతూ. గిరిజనులకు వరంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పథకాల ముఖ్య ఉద్దేశం గిరిజనులు అన్ని హక్కులు కలిగి ఉండే విధంగా చేయనున్నాయని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధిలో ఈ పథకాలు ఎంతో మెయిల్ చేస్తాయని తెలిపారు. గిరిజనులు అందరూ ఈ పథకాలను సభ్యులు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేముల మల్లేష్, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, ఏపీఎం, వెటర్నరీ డాక్టర్ సాగర్, పీఎంజుగా మండల కోఆర్డినేటర్ ఎస్ఆర్ పి వెడ్మ యశ్వంత్ రావు, కళాకారులు మోహన్ నాయక్, గంగారం తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-48 మంది లబ్ధిదారులకు 22 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ**





పటాన్చెరు, (శుభోదయం న్యూస్): నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన 22 లక్షల 10 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ప్రమోద్ గౌడ్, వెంకటేష్, ఆంజనేయులు, జనార్ధన్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పలకల పంపిణీ కార్యక్రమం.

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో 6 అంగన్వాడీ కేంద్రాలకు 150 పలకలు మరియు బలపాలు,చాక్లెట్లు ఉచితంగా పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు వీరయ్య . ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతలే రమేష్, సెక్రటరీ రవీందర్,మేకల విఠల్ ఏఎంసి వైస్ చైర్మన్ యామ రాములు,సంతోష్, అంగన్వాడి సూపర్వైజర్ సుమలత, టీచర్లు శివజ్యోతి,నాగమణి, సహేర భాను,లలిత, సాగరిక,అంగన్వాడీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆషాడ మాస గోరింటాకు పండగ మహోత్సవం

## -ఖని 33వ డివిజన్‌లో ఘనంగా గోరింటాకు వేడుకలు





గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్): ఆషాడ మాసం వచ్చిందంటే చాలు ఏ ఉరిలో ఇంట్లో చూసినా గోరింటాకు సందడే కనిపిస్తుందని, అమ్మాయిల చేతులు గోరింటాకుతో మెరిసిపోతుంటాయని, కావున గోదావరిఖని లోని 33వ డివిజన్ లో మహిళలు అనందోత్సవాల మధ్య గోరింటాకు వేడుకలు ఘనంగా జరిగాయని స్థానిక మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా సౌజన్య, లత మాట్లాడుతూ పురాణాల్లోనూ గోరింటాకు ప్రత్యేక స్థానం ఉందని, ఏళ్ల నుండి వస్తున్న సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నామని ఫాస్ట్ కల్చర్ లో పడిపోకుండా ఓల్డ్ ఇస్ గోల్డ్ అంటూ మహిళలు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లో ఏదో ఒక నిగూడా అర్థం ఉంటుందన్నారు. అందులో ఒకటి గోరింటాకు పండగ. తెలుగు లోగిళ్ళలో పండగ అయినా, పబ్బమైనా, మహిళల చేతులు, కాళ్లు గోరింటాకుతో మెరిసిపోతుంటాయి. ఇక ఆషాడ మాసంలో గోరింటాకును నూరి, చేతులకు పెట్టుకుంటే, శరీరానికి కూడా ఎంతో మంచిదని అన్నారు. గోరింటలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉన్నాయని పరిశోధనలో కూడా రుజువైంది. గ్రీష్మరుతు ముగిసి వర్ష ఋుతువు ప్రారంభమవుతుందని, గ్రీష్మంలో మన శరీరంలో వేడి ఎక్కువగా ఉండి, బయటి వాతావరణం చల్లగా ఉంటుంది, దీంతో బాడీ టెంపరేచర్ తగ్గి,జ్వరాలు, అనారోగ్య సమస్యలు, ఎక్కువగా వస్తూ ఉంటాయి. గోరింటాకు లోని ప్రత్యేక గుణం వల్ల, శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. అందుకే ఆషాడంలో గోరింటాకు అర చేతిలో పాదాలకు పెట్టుకుంటారు. అందుకే ఈ కాలంలో గోరింటాకు తప్పక పెట్టుకోవాలని తెలియజేశారు. తదనంతరం మహిళలు సందడి చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 6 (శుభోదయం న్యూస్): ఈనెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని ఐ ఎఫ్ టు యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ విడుదల చేశాజరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల అధికారంలో కార్మిక వర్గం మీద ఉక్కు పాదాన్ని మోపుతూ కార్మిక హక్కులను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని రావడం జరుగుతున్నది. కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు, బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా లేబర్ కోడ్లు ఉన్నాయి. లేబర్ కోడ్ల వలన కార్మికులు యాజమాన్యానికి కట్టు బానిసలుగా ఉండే పరిస్థితి ఉన్నది. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటీకరణ చేస్తూ ఉండడంతో వాటిలో పనిచేసే ఉద్యోగులు కార్మికులు అభద్రత భావంతో జీవించడం జరుగుతున్నది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ కార్మికులు మరింత శ్రమదోపిడికి గురే విధంగా జీవోలు తీసుకొని రావడం జరుగుతున్నది. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, స్కీం వర్కర్లకు జీతాలు పెంచుతామని, ఆటో మోటార్ కార్మిక రంగానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని, అసంఘటిత కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పింఛన్ మంజూరు చేస్తామని, అనేక మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులకు నష్టం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే విధంగా చంద్రబాబు పరిపాలన ఉన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులకు ద్రోహం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా కార్మిక విధానాలను తీసుకొని రావడాని వ్యతిరేకిస్తూ ఈనెల తొమ్మిదో తారీఖున జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతున్నాము. మరియు ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, రాందాస్ మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, కమిటీ సభ్యులు నారాయణ భాష విశ్వనాధ్ ఉషకేరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ మహిళకురక్తదానం






గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 6 (శుభోదయం న్యూస్) : లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ శనివారం మహిళకు రక్తదానం చేసింది వివరాల్లోకి వెళితే రంగమ్మ అనే మహిళ బి పాజిటివ్ అవసరం కాగా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రంజాన్ ను సంప్రదించండి చిప్పగిరి నాగరాజుకు సిపిఎం అవాజ్ సహాయ కార్యదర్శి మస్తాన్ సందీప్ కు సమాచారం అందించారు మీరు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వచ్చి రక్తదానం చేశారు ఈ సందర్భంగా రంజాన్ వారి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజారోగ్యమే పరమావధి

జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్, జూలై 5, (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం మొగళ్ళపు నరసయ్య మెమోరియల్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నందు ఈరోజు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మీటింగ్ జరిగింది. రాబోవు రోజుల్లో జంగారెడ్డిగూడెం పట్టణం పరిసర ప్రాంతాల్లో నూతన రహదారులు విస్తరించడం , ఏజెన్సీ గ్రామాలకి ముఖ ద్వారమైన జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ని అన్ని సౌకర్యాలు కలిగిన ఆసుపత్రిగా అందుబాటులోకి తేవాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో చర్చించడం జరిగింది,ఇదే విషయమై గౌరవనీయ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్,మరియు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని సాధ్యాసాధ్యాలా ప్రకారం ప్రభుత్వాసుపత్రి లో ట్రామా కేర్ సెంటర్ అందుబాటులోకి తీసుకురావాలని సభ్యులు కోరారు, అలాగే రాబోయే రోజుల్లో మరిన్నివైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సమావేశం నందు చర్చించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్లు కంచర్ల గణేష్, నాయుడు శ్రీను,కోటగిరి ప్రమీల, మున్సిపల్ కనీషనర్ వెంకట రమణ, హాస్పటల్ సూపరింటెడెంట్ డాక్టర్ బేబి కమల, సి. యస్. ఆర్. యం ఓ., రాంబాబు, నర్సింగ్ సూపరింటెండెంట్, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్, హెడ్ నర్స్ లు, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డిని పరామర్శించిన నైరుతి రెడ్డి



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూన్ 6 (శుభోదయం న్యూస్) : గుత్తికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి శనివారం వారి గృహంలో పరామర్శించారు అనారోగ్యానికి గురైన చంద్రశేఖర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరారు వారి కుటుంబానికి తన తండ్రి వైవెంకటరామిరెడ్డి తమ కుటుంబ సభ్యులుఅండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు



# పౌల్ట్రీ దిగ్గజం నలివెల హనుమంతు అంత్యక్రియల్లో పాల్గొన్న మార్తినేని ధర్మారావు

తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):
వరంగల్ జిల్లా, పౌల్ట్రీ అసోసియేషన్ అధ్యక్షులు మార్తినేని ధర్మారావు హనుమంతు చేసిన సేవలను 38 సంవత్సరాల సుదీర్ఘంగా పౌల్ట్రీ పరిశ్రమను నడిపిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ ఎంతోమందిని తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి ఈ 38 ఏళ్ల సూరిగా కాలంలో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ అదేవిధంగా రాజకీయంలో కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకునిగా ఊకల్స్ సొసైటీ బ్యాంకు కు రెండు పర్యాయాలు చైర్మన్గా మూడు టర్మలు డైరెక్టర్గా సేవలందించిన ఒక గొప్ప నాయకుడు ఎంతో మందిని కాంగ్రెస్ కార్యకర్తలకు తన వంతు సహాయం చేసుకుంటూ పార్టీ కోసం కష్టపడడం జరిగింది ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రంగానికి చెందిన పి వెంకయ్య . రామచంద్రరావు సుబ్రహ్మణ్యం అలాగే కాంగ్రెస్ నాయకులు జెండా కప్పి నివాళులర్పించారు వివిధ ప్రజాసంఘాల నాయకులు చుట్టూ నలుమూలల గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజానీకం నివాళులర్పించడం జరిగింది.

# 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి :

## - కార్మిక సంఘాలు డిమాండ్




జంగారెడ్డిగూడెం, డివిజన్ ఇంచార్జ్, జూలై 5
(శుభోదయం న్యూస్): జులై 9 న జరుగుసార్వత్రిక సమ్మె సందర్భంగా జంగారెడ్డిగూడెంలో ధర్మన్న స్మారక భవనంలో కార్మిక ప్రజా సంఘాల అఖిలపక్ష సమావేశం జరిగింది ధర్మన్న స్వారక భవనాలు శనివారం జరిగింది సిఐటియు పట్టణ కార్యదర్శి పి సూర్యారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కుంచె వసంతరావు సిపిఎం నాయకులు మానుకొండ జీవరత్నం ఐ ఎఫ్ టి యు నాయకులు కె.వి.రమణ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జంగారెడ్డిగూడెం లో ఉన్న ఉద్యోగ కార్మిక యువజన విద్యార్థి రైతు కూలీలు ఆందరూ ఈ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు కనీస వేతనం 26 వేల రూపాయలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వారంగ పరిశ్రమల అమ్మకాలు నిలుపుదల చేయాలని ముఖ్యంగా కార్పొరేటర్ సంస్థలకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ తో జులై 9న ఉదయం 10 గంటలకు పాత పంచాయతీ ఆఫీస్ వద్ద నుండి ప్రదర్శన ఉంటుందని ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో వంగా గోపి జి కిరణ్ గంపల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం, డివిజన్ ప్రతినిధి, జూలై 5 (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం మండలం,గురవాయిగూడెం గ్రామములో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయమువద్ద ప్రతి శనివారం నిర్వహించు అభిషేకసేవ సందర్భముగా ఆలయ ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పంచామృతఅభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈరోజు జంగారెడ్డిగూడెంనకు చెందిన కుక్కల ధర్మరాజు గారు 946 గ్రాముల వెండి శఠారిని కానుకగా అందజేశారు. వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదాలు అందజేశారు. మద్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ 1,04,950/–లు సమకూరినది. స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు



# ఐఓసీలో మాక్ డ్రిల్

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 6 (శుభోదయం న్యూస్): నకం దొడ్డి వద్ద ఉన్న ఐఓసి కార్పొరేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు ప్రమాదాల బారిన పడకుండా ఎలా రక్షించుకోవాలో ఈ మాక్ డ్రిల్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాదేవి 0 ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ జిల్లా అగ్నిమాపక అధికారి నారా ఐఓసీ అధికారులు రాజేందర్ చరణ్ తేజ్ సునీత ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఖలీల్ భాషా పాల్గొన్నారు.

